క్లుప్తంగా

'ప్రభుత్వ నిర్ణయం హర్షనీయం'

ఖానాపూర్: పేద ప్రజలు నిర్మించుకునే ఇళ్ల కోసం ఉచితంగా ఇసుకను అందించాలని కాంగ్రెస్ ప్రభుత్వం నిర్ణయించి ఉత్తర్వులు జారీ చేయడం హర్షణీయమని ఆ పార్టీ ఎస్టీ సెల్ జిల్లా అధ్యక్షుడు బానావత్ గోవింద్ అన్నారు. సోమవారం పట్టణంలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. రెక్కాడితే గాని డొక్కాడని పేదలకు ఇసుక భారం నుంచి ఉపశమనం కల్పించిన సీఎం రేవంత్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.

బీఆర్‌ఎస్ పట్టణ ప్రధాన కార్యదర్శి రాజీనామా

ఖానాపూర్: వ్యక్తిగత కారణాలతో బీఆర్‌ఎస్ ప్రాథమిక సభ్యత్వానికి, ఆ పార్టీ పట్టణ ప్రధాన కార్యదర్శి పదవికి రాజీనామా చేసినట్లు పత్రి నాగేశ్ తెలిపారు. ఈ మేరకు రాజీనామా లేఖను పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి భూక్య జాన్సన్‌నాయక్‌కు పంపినట్లు పేర్కొన్నారు. త్వరలో ఏయే చేరేది ప్రకటిస్తానని తెలిపారు.

ఆవు అందజేత

కుంటాల: కుంటాల మహాదేవుడి ఆలయానికి సోమవారం నర్సాపూర్(జి) మండలంలోని తురాటి వీడీసీ ఆధ్వర్యంలో గ్రామస్తులు ఆవును అందజేశారు. కోరికలు నెరవేరడంతో ఆలయానికి గ్రామస్తులు ఆవును విరాళంగా అందించినట్లు పూజారి జంగం మధు తెలిపారు.

చైర్మన్‌కు ఆహ్వానం


చైర్మన్‌ను కలిసిన నాయకులు

ఖానాపూర్: పట్టణంలో ఈనెల 26 నుంచి నిర్వహించే ఎల్లమ్మ ఆలయ వార్షికోత్సవానికి రావాలని కోరుతూ గౌడ సంఘం నాయకులు సోమవారం మున్సిపల్ చైర్మన్ చిన్నం సత్యంకు ఆహ్వానపత్రిక అందజేశారు. మంగళవారం నుంచి జరిగే ఉత్సవాల్లో పాల్గొనాలని కోరారు. కార్యక్రమంలో గౌడ సంఘం నాయకులు చిన్న నర్సాగౌడ్, బుర్ర రాజారాం, శంకర్‌గౌడ్, కాశారపు మల్లేశ్‌గౌడ్, దుర్గం వెంకాగౌడ్, గణేశ్ తదితరులు ఉన్నారు.

వృత్తి, సాంకేతిక శిక్షణ సద్వినియోగం చేసుకోవాలి

ఖానాపూర్: నేషనల్ స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో గ్రామాభివృద్ధి ప్రణాళిక పథకం కింద ఇస్తున్న వృత్తి, సాంకేతిక శిక్షణను సద్వినియోగం చేసుకోవాలని సంస్థ బ్లాక్ మేనేజర్ మాలావత్ గణేశ్ అన్నారు. ఖానాపూర్ మండలంలోని పలు గ్రామాల్లో ఆయన అవగాహన కల్పించి మాట్లాడారు. కుట్టుమిషన్, ఎంబ్రాయిడరీ, మగ్గంవర్క్, కంప్యూటర్, ఎలక్ట్రీషన్, వెల్డింగ్, మోటార్ వైండింగ్, వైర్‌మాన్ తదితర కోర్సులు ఉన్నాయన్నారు. పురుష, మహిళా అభ్యర్థులకు 45 రోజులపాటు శిక్షణనిచ్చి ఉపాధి అవకాశాలు కల్పిస్తామని తెలిపారు. కోర్సుకి సంబంధించిన సర్టిఫికెట్ ఇస్తామని పేర్కొన్నారు. పూర్తి వివరాలకు 9110547305 నెంబర్‌లో సంప్రదించాలని కోరారు.

ప్రమాదం జరిగేదాకా చూస్తారా..?



లోకేశ్వరం: మండలంలోని వట్టోలి గ్రామంలో నాగోల్ల మహేశ్‌రెడ్డి ఇంటి ఎదుట రోడ్డు మధ్యలో విద్యుత్ స్తంభం ఏర్పాటు చేశారు. దీంతో రాకపోకలు సాగించేందుకు ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. ప్రమాదం జరగక ముందే రోడ్డు మధ్యలో ఉన్న స్తంభం తొలగించాలని కాలనీవాసులు కోరుతున్నారు.

ఊరూరా హోలీ సంబురం


కుభీర్‌లో రంగుల వేడుకలో పాల్గొన్న యువకులు


జిల్లా కేంద్రంలోని బుధవార్‌పేటలో రంగులతో మహిళలు, చిన్నారులు

జిల్లావ్యాప్తంగా సోమవారం హోలీ వేడుకలు అంబరాన్నంటాయి. ఉదయం నుంచే చిన్నారులు, పెద్దలు, యువత ఒకరిపై ఒకరు ఉత్సాహంగా రంగులు చల్లుకున్నారు. యువత డ్యాన్సులు చేస్తూ సందడిగా గడిపారు. భైంసాలోని తమ నివాసాల్లో ముధోల్ ఎమ్మెల్యే రామారావ్ పటేల్, మాజీ ఎమ్మెల్యే నారాయణరావ్ పటేల్ ఆయా పార్టీల నాయకులతో కలిసి వేడుక చేసుకున్నారు. ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జును తన నివాసమైన ఉట్నూర్ మండలం కల్లూర్‌గూడలో యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు పొద్దుటూరి సతీశ్‌రెడ్డి, కాంగ్రెస్ నాయకులు కలిసి రంగులు చల్లారు. – సాక్షి, నెట్‌వర్క్


నిర్మల్ ఎస్పీ క్యాంపు కార్యాలయంలో ఉన్నతాధికారుల సంబురాలు


భైంసారూరల్: మహాగాంలో రంగులతో యువత


తానూరులో..


భైంసాలో వేడుకలో మాజీ ఎమ్మెల్యే నారాయణరావ్


సోన్ మండలం న్యూబొప్పారంలో..


భైంసాలో ముధోల్ ఎమ్మెల్యే రామారావ్ పటేల్, నాయకుల సందడి


ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జుతో కాంగ్రెస్ నాయకుల వేడుక


లక్ష్మణచాంద మండలం పొట్టపెల్లిలో..


లోకేశ్వరం: జోహర్‌పూర్‌లో..


ఖానాపూర్: పాతఎల్లాపూర్‌లో


కడెంలో రంగులు పూసుకున్న యువకులు


కుంటాలలో చిన్నారుల నృత్యం


నిర్మల్‌లోని శాస్త్రీనగర్‌లో చిన్నారుల కేరింతలు


నిర్మల్‌ఖిల్లా: బొమ్మరిల్లు కాలనీలో వేడుకలు


కానిస్టేబుల్‌కు రంగు పూస్తున్న ఎస్పీ జానకీ షర్మిల


జిల్లా కేంద్రంలో రంగులతో యువతులు


ముధోల్‌లో చిందులేస్తున్న చిన్నారులు


నర్సాపూర్(జి)లో ఉట్టి కొట్టే కార్యక్రమం వద్ద..


జిల్లా కేంద్రంలోని ఏఎన్‌రెడ్డి కాలనీలో..


జిల్లా కేంద్రంలోని టీఎన్జీవోస్ కార్యాలయం వద్ద..

నేడు దస్నాపూర్‌లో సామూహిక వివాహాలు

ఇంద్రవెల్లి: మండలంలోని దస్నాపూర్ గ్రామంలో మంగళవారం శ్రీశ్రీ సంత్ సద్గురు పూలాజీ బాబా ధ్యాన్ మందిరంలో అంద్ ఆదివాసీ సేవా సంఘం ఆధ్వర్యంలో సామూహిక వివాహాలు నిర్వహించనున్నట్లు సంఘం జిల్లా అధ్యక్షుడు ముఖడే విష్ణు సోమవారం విలేకరులకు తెలిపారు. సామూహిక వివాహ వేడుకకు ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ హాజరు కానునట్లు పేర్కొన్నారు. బంధువులు, ప్రజలు అధిక సంఖ్యలో హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించాలని కోరారు.

సామూహిక వ్రతాలు


సామూహిక వ్రతాలు చేస్తున్న భక్తులు

ఆదిలాబాద్: హోలీ పౌర్ణమిని పురస్కరించుకొని జిల్లా కేంద్రంలోని శ్రీ రమా సత్యనారాయణ దేవాలయం మంగమఠంలో సోమవారం సామూహిక సత్యనారాయణ వ్రతాలు నిర్వహించారు. ఆలయ అర్చకుడు వైభవ్ శర్మ సామూహిక వ్రతాలను జరిపించారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టారు.

అయ్యప్ప ఆలయంలో పూజలు


పాల్గొన్న భక్తులు

ఆదిలాబాద్‌రూరల్: ఆదిలాబాద్ పట్టణ శివారులోని ఆదిలాబాద్‌రూరల్ మండలంలో గల బేల్లూరి అయ్యప్ప స్వామి ఆలయంలో సోమవారం అయ్యప్ప స్వామి జన్మదిన వేడుకలను మూర్తి గురుస్వామి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా గణపతి హోమం, అయ్యప్ప స్వామికి నవకల్ప అభిషేకం, మహా హారతి, అన్నదానం నిర్వహించారు. ఆలయ అభివృద్ధి కమిటీ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కుంభోజి సూర్యకాంత్, దాముక రవి, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

నేలకొరిగిన జొన్న పంట


గోట్కూరిలో నేలకొరిగిన జొన్న

తాంసి: మండల వ్యాప్తంగా వారం రోజులుగా ఈదురు గాలులతో కూడిన వర్షాలు కురుస్తున్నాయి. దీంతో పంటలు దెబ్బతింటున్నాయి. చేతికి వచ్చిన పంటలు నేలకొరగడంతో రైతులు నష్టపోతున్నారు. తాంసి మండలంలోని గోట్కూరి గ్రామ శివారులో సాగుచేసిన జొన్న నెలకొరిగింది. పెట్టిన పెట్టుబడి కూడా రాలేని పరిస్థితి ఉందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

ఎండుతున్న యాసంగి పంటలు

- బోరుబావుల్లో అడుగంటుతున్న నీటి ఊటలు
- ఆందోళనలో అన్నదాతలు


కుభీర్‌లో నీరు అందక ఎండుతున్న జొన్నపంట

కుభీర్: వానాకాలంలో కలిసిరాలేదు.. కనీసం యాసంగిలోనైనా అనుకున్న దిగుబడులు సాధించి అప్పులు తీర్చుకుందామనుకున్న రైతులకు నిరాశే మిగులుతోంది. రోజురోజుకూ పెరుగుతున్న ఎండలకు బోరుబావుల్లో నీటి ఊటలు అడుగంటి నీరు రావడం లేదు. సాగునీరు సకాలంలో అందక పంటలు ఎండిపోతున్నాయి. దీంతో పంటలను ఎలా కాపాడుకోవాలో తెలియక అన్నదాతలు ఆందోళన చెందుతున్నారు.

కుభీర్ మండలంలోని దొడర్నా, సిర్పెల్లి, కుభీర్, జామ్‌గాం తదితర గ్రామాల్లో భూగర్భజలాలలు అడుగంటి బోరుబావులు పనిచేయడం లేదు. దీంతో యాసంగిలో సాగు చేసిన ఆరుతడి పంటలైన మొక్కజొన్న, జొన్న, నువ్వు పంటలు ఎండిపోతున్నాయి. ఇప్పటికే ఖరీఫ్‌లో పత్తి, సోయా పంటలు సాగు చేసి దిగుబడి, గిట్టుబాటు ధరలు లేక రైతులు చాలా నష్టపోయారు. మండలంలో 57 వేల ఎకరాల వ్యవసాయ భూమి ఉంది. రబీ(యాసంగి)లో 23 వేల ఎకరాల్లో శనగ, మొక్కజొన్న, జొన్న, నువ్వు తదితర పంటలు సాగు చేశారు. మొక్కజొన్న 10వేల ఎకరాల్లో సాగు చేయగా.. ఎనిమిది వేల ఎకరాల్లో పంట చేతికి వచ్చింది. ఆలస్యంగా పత్తి పంట తీసి వేసిన రెండు వేల ఎకరాల్లో మొక్కజొన్న, నాలుగు వేల ఎకరాల్లో జొన్న, 300 ఎకరాల్లో నువ్వు పంటలకు సాగునీరు అందడం లేదు.


దొడర్నాలో జొన్న పంట దుస్థితి


కుభీర్‌లో ఎండిన మొక్కజొన్న పంట

ఎల్లమ్మ చెరువు తెగిపోవడంతో కష్టం..

వానాకాలంలో వరదలకు ఎల్లమ్మ చెరువు కట్ట తెగిపోవడంతో చెరువులో చుక్కనీరు కరువైంది. ఆ చెరువు ఆయకట్టు కింద ఉన్న బోరుబావులు అడుగంటి పంటలు ఎండిపోయాయి. చెరువుకు సకాలంలో మరమ్మతులు చేయించి ఉంటే అందులో నీరు నిలిచి కుభీర్, సిర్పెల్లి శివారులోని బోరుబావులు ఎండిపోకుండా ఉండేవి.

అధికారులు పరిశీలించాలి..

నీరు లేక ఎండిపోతున్న పంటలను క్షేత్రస్థాయిలో అధికారులు పరిశీలించి.. నష్టపరిహారం అందించాలని ఆయా గ్రామాల రైతులు కోరుతున్నారు.

మూడెకరాల్లో ఎండిపోయింది



మూడెకరాల్లో నువ్వు పంట సాగు చేశా. ఇప్పటివరకు మందులు, విత్తనాలు, చేను దున్నడానికి రూ.50వేల వరకు ఖర్చు చేశా. ఎండల కారణంగా బోరు బావి అడుగంటడంతో మూడెకరాల్లో చేను ఎండిపోయింది. ఇప్పుడేం చేయాలో తెలియడం లేదు. – ఉప్పు దత్తాత్రి, కుభీర్

ప్రభుత్వం ఆదుకోవాలి



రెండెకరాల్లో జొన్నపంట సాగు చేసిన. పెట్టుబడులకు సుమారు రూ.30వేలు ఖర్చు చేశా. ప్రస్తుతం బోరు ఎండిపోయింది. మా కష్టం ఎవరికీ రావద్దు. ప్రభుత్వం నష్టపరిహారం చెల్లించి ఆదుకోవాలి. – వర్షం సాయి, కుభీర్

పంటల వివరాలను సేకరిస్తాం

గ్రామాల్లో బోరుబావులు ఎండిపోయాయని రైతులు చెప్పారు. కొన్నిచోట్ల మొక్కజొన్న, శనగ పంట చేతికొచ్చి ంది. ఆలస్యంగా సాగు చేసిన మొక్కజొన్న రెండు వేల ఎకరాల్లో, నాలుగు వేల ఎకరాల్లో జొన్న, నువ్వు పంటలకు సాగునీరు అందడం లేదు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు నష్టపోయిన పంటల వివరాలను సేకరించి ప్రభుత్వానికి నివేదిస్తాం. – వికారుద్దీన్, ఏవో, కుభీర్

మురుగు నీరు రాకుండా చర్యలు


నీటిని పరిశీలిస్తున్న చైర్మన్, కమిషనర్

ఖానాపూర్:పట్టణంలోని శాంతినగర్ కాలనీలో ఉన్న బొడ్డోని కుంటలోకి మురుగు నీరు రాకుండా చర్యలు చేపడుతామని మున్సిపల్ చైర్మన్ చిన్నం సత్యం అన్నారు. బొడ్డోని కుంటలోకి మురుగునీరు రావడంతో దోమలు వృద్ధి చెంది రోగాల బారినపడుతున్నామని కాలనీవాసులు చైర్మన్‌కు విన్నవించారు. సోమవారం చైర్మన్, కమిషనర్ మనోహర్ కుంటను పరిశీలించి మాట్లాడారు. కుంటలో చెత్తాచెదారం వేస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. మున్సిపల్ వైస్ చైర్మన్ కావలి సంతోష్, కౌన్సిలర్లు, తొంటి శ్రీనివాస్, జన్నారపు శంకర్, సురేశ్, షబ్బీర్‌పాషా తదితరులు ఉన్నారు.

ట్రాన్స్‌ఫార్మర్‌ను తరలించరూ..



ఖానాపూర్: పట్టణంలోని ఐదో వార్డు పరిధి పద్మావతిగర్‌లో ఖానాపూర్–మెట్‌పల్లి వెళ్లే ప్రధాన రోడ్డు పక్కన ట్రాన్స్‌ఫార్మర్ ప్రమాదకరంగా ఉంది. కంచె ఉన్నప్పటికీ మేకలు, కోతులు, పశువులు విద్యుత్‌షాక్‌తో మృతి చెందుతున్నాయి. పక్కనే సమీకృత మార్కెట్ నిర్మిస్తున్నారు. ట్రాన్స్‌ఫార్మర్‌ను మరోచోటకు తరలించాలని ప్రజలు కోరుతున్నారు.

అన్నదానం

ఎదులాపురం: రిమ్స్ ఆస్పత్రిలో రెడ్డి యువత ఆధ్వర్యంలో సోమవారం అన్నదానం నిర్వహించారు. అన్నదాత పన్నాల బొమ్మ రెడ్డి, రెడ్డి మహిళా అధ్యక్షురాలు వెంకటమ్మ, ఓసీ మహిళా సంఘం అధ్యక్షురాలు అల్లూరు, మహిళలు, తదితరులు పాల్గొన్నారు.